కేంద్రీయ నాడీ వ్యవస్థ, పరధీయ నాడీ వ్యవస్థ

1. మెదడు, _____ కేంద్ర నాడీ వ్యవస్థలో భాగాలు.
2. సకశేరుకాల నాడీ మండలంలోని మూడు విభాగాలు, కేంద్రనాడీ వ్యవస్థ,_____, _____.
3. సహానుభూత నాడీ వ్యవస్థ, _____నాడీ వ్యవస్థలు స్వయంచోదిత నాడీ వ్యవస్థలో భాగాలు.
4. మెదడు, వెన్నుపాము నుంచి ఉద్భవించే నాడులన్నీ _____ నాడీ వ్యవస్థలో భాగాలు.
5. వెన్నుపాము, మెదడుల్లో నాడీ కణాలు, _____ కణాలు ఉంటాయి.
6. మెదడు బయటి పొరలు బూడిద రంగులో ఉంటాయి. అందువల్ల దానిని _____ అంటారు.
7. మెదడులోని తెలుపు పదార్థంలో_____తో ఉన్న ఎక్సాన్‌లు ఉండటం వల్ల అది తెల్లగా కనిపిస్తుంది.
8. వెన్నుపాములో_____ పదార్థం బయటివైపున _____ పదార్థం లోపలి వైపున ఉంటాయి.
9. మెదడు బయటి త్వచాన్ని _____ అని మధ్యత్వచాన్ని _____ అని లోపలి త్వచాన్ని _____ అని అంటారు.
10. మెదడులో _____ ద్రవం బయటి, మధ్య త్వచాల మధ్య ఉంటుంది.
11. మెదడులోని కణాలకు _____ పోషక పదార్థాలను అందజేస్తుంది.
12. మానవుడిలో మెదడు ఉండే అస్థికంతో తయారైన పెట్టెను _____ అంటారు.
13. ముందు మెదడుని _____ అని కూడా అంటారు.
14. మెదడులో అతి పెద్ద భాగం _____.
15. పరధీయ నాడీ వ్యవస్థలో _____ నాడులు _____ నాడులు ఉంటాయి.
16. మస్తిష్కంలో వెలుపలి బూడిద రంగు భాగాన్ని _____ అంటారు.
17. మస్తిష్కంలో ఒక్కో అర్ధ భాగాన్ని _____ అంటారు.
18. మెదడు ఉపరితలం మీద గట్లను _____ అని గాడులను _____ అని అంటారు.
19. గైరీ, సల్సిలు _____ వల్కలం మీద ఉంటాయి.
20. శరీరంలో ఎడమ భాగంలో ఉండే అవయవాల పనులు ___ మస్తిష్కార్ధగోళం ఆధీనంలో ఉంటాయి.
21. _____శరీరంలోని ఎడమ భాగంలో ఉండే అవయవాల పనులను నియంత్రిస్తుంది.
22. మస్తిష్కార్ధ గోళాలకు దిగువన ఉండే మెదడు భాగాన్ని _____ అంటారు.
23. మెదడులోని _____ వెన్నుపాముగా వెన్నెముక ద్వారా పయనిస్తుంది.
24. వెన్నుపాము _____ద్వారా ప్రయాణించి రక్షణ పొందుతుంది.
25. హృదయ స్పందనలు, క్లోమరస స్రావాలు _____ కపాల నాడి ఆధీనంలో ఉంటాయి.
26. వెన్ను నాడుల్లో _____ తంతువులు _____ తంతువులు ఉండటం వల్ల అవి మిశ్రమ నాడులు.
27. చాలక నాడులు _____ శృంగాల నుంచి ఉద్భవిస్తాయి.

28. వెన్నుపాము ఉదర _____ల నుంచి _____ నాడీ తంతువులు ఉద్భవిస్తాయి.
29. మస్తిష్కం ఉపరితల వైశాల్యాన్ని వృద్ధి చేసేవి _____.
30. మెదడులో శరీరం, వివిధ చర్యలను నియంత్రించే ఉన్నతకేంద్రం _____.
31. ముందు, మధ్య మెదడులను కలిపే మెదడు భాగం _____.
32. వెన్నెముక ద్వారా ప్రయాణించి అసంకల్పిత ప్రతీకార చర్యలను నియంత్రించేది _____.
33. వెన్నుపాము అడ్డుకోతలో 'హెచ్' ఆకారంలో ఉండే పదార్థం _____.
34. మానవునిలో కపాల నాడుల జతల సంఖ్య_____.
35. మానవునిలో వెన్ను నాడుల జతల సంఖ్య_____.
36. మానవునిలో పరధీయ నాడుల సంఖ్య _____.
37. వెన్ననాడులన్నీ _____.
38. మెదడు కాండంలోని రెండు భాగాలు _____.
39. అను మస్తిష్కం దేనిలోని భాగం _____.
40. కోపం, బాధ, ఆనందం వంటి భావావేశాలని నియంత్రించే కేంద్రాలు _____ లో ఉంటాయి.
41. హైపోథలామస్‌నకు _____గ్రంథి కాడ ద్వారా అంటిపెట్టుకుని ఉంటుంది.
42. ఉష్ణాన్ని, ఆకలిని, దాహాన్ని, భావావేశాలని నియంత్రించే కేంద్రాలు_____లో ఉన్నాయి.
43. నియంత్రిత చలనాలు_____ఆధీనంలో ఉన్నాయి.
44. శరీరం సమతాస్థితిని, భూమి మీద శరీరం ఉండే స్థితులను _____ నిర్వహిస్తుంది.
45. శ్వాసక్రియ, హృదయస్పందన, రక్తపీడనం, శరీర ఉష్ణోగ్రత లాలాజల గ్రంథులు లాలాజలం స్రవించడం వంటి చర్యలను _____ నియంత్రిస్తుంది.

జవాబులు

1. వెన్నుపాము; 2. పరధీయ నాడీ వ్యవస్థ, స్వయం చోదిత నాడీ వ్యవస్థ; 3. సహాను భూతపర; 4. పరిధీయ; 5. గ్లీయల్; 6. బూడిద రంగు పదార్థం; 7. మైలిన్ తొడుగులు; 8. తెలుపు, బూడిద; 9. వరశిక, లౌతికళ, మృద్వి; 10. మస్తిష్కమేరు; 11. మస్తిష్క మేరు ద్రవం; 12. కపాలం; 13. మస్తిష్కం; 14. మస్తిష్కం; 15. కపాల, వెన్ను; 16. మస్తిష్క వల్కలం; 17. మస్తిష్కగోళార్థం; 18. గైరి, సల్సి; 19. మస్తిష్క; 20. కుడి; 21. కుడిమస్తిష్క గోళార్థం; 22. ద్వార గోర్థం; 23. మజ్జాముఖం; 24. వెన్నెముక; 25. వేగస్; 26. జ్ఞాననాడీ, చాలకనాడీ; 27. వెన్నుపాము ఉదర; 28. శృంగము, చాలక; 29. గైరి; 30. మస్తిష్కం; 31. ద్వారగోర్థం; 32. వెన్నుపాము; 33. బూడిద రంగు పదార్థం; 34. 12 జతలు;35. 31 జతలు; 36. 43 జతలు; 37. మిశ్రమ నాడులు; 38. పాన్స్‌వెరోలి, మజ్జాముఖం; 39. వెనుక మెదడు; 40. ద్వారగోర్థం; 41. పీయుషగ్రంథి; 42. హైపోథలామస్; 43. అను మస్తిష్కం; 44. అను మస్తిష్కం; 45. మజ్జాముఖం